ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం ★★ TELEPHONE: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12342

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు.పై	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45 00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా నెం. 334 విజయవాడ-2.

డబ్బు కావాలా!

రు. 6/-లు చెల్లించితే మా చైన్ స్కీములో సభ్యులుగా చేరి, మీ బంధు మిత్రులను చేర్పించడం ద్వారా ఇంట్లో కూర్చుని ప్రతిరోజు మనియార్డర్లద్వారా రు. 17476-/లు లాభం పొందండి. వివరములు ఉచితం. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. SRI VENKATESWARA MONEY CIRCULATION, Govt. Regd. No. 210 No. 2, Rajabadhar Street, T. Nagar, MADRAS-17.

సంపుటి 10 :: సంచిక 138 | విజయవాడ, నవంబర్ 21, 1969 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

రాజ్యసభ మాజీ ఉపాధ్యక్షురాలు వైలెట్ ఆల్వా అస్తమయం

సంతాప సూచకంగా పార్లమెంటు ఉభయసభల వాయిదా

"ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిపుష్టం చేసిన మహిళామణి" అని రాష్ట్రపతి, ప్రధానిజోహార్లు

న్యూఢిల్లీ, నవంబర్ 20—

రాజ్యసభ ఉపాధ్యక్షురాలుగా వుంటూ, గత వారమే ఆ పదవికి రాజీనామా చేసిన శ్రీమతి వైలెట్ ఆల్వా నేటి ఉదయం మెదడు నరాలు తెగిపోవడం మూలంగా ఆకస్మాత్తుగా అస్తమించారు.

శ్రీమతి ఆల్వా మరణ వార్త విన్నంతనే పార్లమెంటు ఉభయ సభలు శ్రీమతి ఆల్వా మృతికి సంతాపం ప్రకటిస్తూ, నేటికి వాయిదాపడాయి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టంచేయడంలో శ్రీమతి ఆల్వా సేవలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నివాళి అర్పించారు రాష్ట్రపతి తన గాఢ సంతాపాన్ని ప్రకటించారు

శ్రీమతి ఆల్వా వయస్సు 61 సంవత్సరాలు.

శ్రీమతి ఆల్వాకు నిన్న రాత్రి అస్వస్థతగా వుంది హృద్రోగ నిపుణులు వచ్చారు. కాని ఉదయం ఉదయం ఎనిమిది గంటలకు ఆమె దివంగతురాలయ్యారు.

శ్రీమతి ఆల్వా యింటికి వెళ్ళి, ఆమె భర్త శ్రీ జోకిం ఆల్వాను పరామర్శించిన మొదటి వ్యక్తి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి. శ్రీ జోకిం ఆల్వా రాజ్యసభ సభ్యులు. శ్రీమతి ఆల్వా ఏడు సంవత్సరాలపాటు రాజ్యసభ ఉపాధ్యక్షురాలుగా వున్నారు.

శ్రీమతి ఆల్వాకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. ఆమె చనిపోయిన సమయానికి వీరెవరూ ఆమెవద్ద లేరు.

ప్రముఖ అర్థశాస్త్ర పార్లమెంటు సభ్యురాలు అయిన శ్రీ జోకిం ఆల్వా ఈ రోజు తన వివాహ 32 వ వార్షికోత్సవమని ఎంతో ఉదార వదనంతో తెలిపారు.

1952 నుంచి రాజ్యసభ సభ్యురాలు

శ్రీమతి ఆల్వా 1952 లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆమె అందులో సభ్యురాలుగానే వున్నారు. 1962 లో రాజ్యసభ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనారు. ఆ పదవిని అంతకు ముందు శ్రీయుతులు రాధాకృష్ణన్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, వి. వి. గిరి నిర్వహించారు. గత వారమే ఆమె ఉపాధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చారు.

శ్రీమతి ఆల్వాకు సుదీర్ఘ రాజకీయ చరిత్ర వుంది. ఆమె మైసూరు రాష్ట్రం, హైదరాబాదు తెలంగాణలో సమాఖ్య స్థాపనకోసం అంకితమైనారు, శ్రీమతి ఆల్వా 1908 ఏప్రిల్ 21 న జన్మించారు. బొంబాయి సెయింట్ జేవియర్స్ కళాశాలలో చదివారు.

శ్రీమతి ఆల్వా తొలుత 1936 లో ఇంగ్లీషు పత్రికలో రాజకీయాన్ని ప్రారంభించి, ఆ తరువాత న్యాయశాస్త్ర విద్యనభ్యసించారు, 1944 లో ఆమె మొట్టమొదటి భారతీయ మహిళా న్యాయవాది. ఒక హైకోర్టు సర్టిఫికేట్ పొందిన ఒక కేసులో ఇంగ్లాండ్‌లో ప్రవేశించి వాదించగలిగిన మొదటి మహిళా న్యాయవాది, "క్విట్ ఇండియా" ఉద్యమం రోజులలో ఆమె జైలుకు వెళ్ళారు. 1952 లో ఆమె మైసూరు నుంచి రాజ్యసభకు ఎన్నికైనారు.

1957 లో హోం శాఖ ఉప మంత్రియై ఆ పదవిలో వున్నారు గోవిందవల్లభపంత్, లాల్‌బహదూర్ శాస్త్రులతో కలసి అయిదు సంవత్సరాలు పనిచేశారు.

శ్రీమతి ఆల్వా నుంచి వక్త కూడా, అనేక అంతర్జాతీయ సభలకు, సదస్సులలో భారతదేశ ప్రతినిధిగా ఆమె ప్రయాణించారు

శ్రీ జోకింఆల్వా ప్రభావంతో శ్రీమతి ఆల్వా రాజకీయాలలో చురుకుగా పాల్గొనసాగారు. దంపతులిద్దరు బొంబాయి హైకోర్టులో ప్రాక్టీసు చేస్తూనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.

శ్రీమతి ఆల్వా స్వాతంత్ర్యోద్యమం రోజులలో మహిళల కోసం 'బీమా' అనే

(మిగతా 2 వ పేజీలో)

చంద్రకక్ష్యలోకి లూనార్ మాడ్యుల్

కేప్‌కెనెడీ, నవంబరు 20—అపోలో 12 చంద్రగాము లిరువురు నేటి రాత్రి తిరిగి చంద్రకక్ష్యలోకి ప్రవేశించేందుకు తమ లూనార్ మాడ్యూల్ ఇంజిను ప్రయోగించారు.

చంద్రకక్ష్యలో పర్యటిస్తూ వారు మాతృనౌకకు చేరుతారు

ఫ్రిమాన్సీలో శ్రీ గఫర్ ఖాన్‌కు ఘనస్వాగతం

యూస్సీ, నవంబర్ 20—ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చి సభ్యులను అన్ని తరగతులు, వాళ్లకు చెందిన ప్రజలు రైల్వేస్టేషన్ నుంచి తమ ఇంటికి తీసుకు వచ్చారు. ఇంటికి చేరగానే భవనం వరకు దారులుతిరి మరీ స్వాగతం చెప్పారు.

శ్రీ దాదాఖాన్ చెప్పిన గాంధీకి మనుమడు శ్రీ కాయూ గాంధీ కూడా వున్నారు.

పంజాబ్‌లో పోలీసు స్టేషన్ పేలుడు

పంజాబ్‌లోని పోలీసు స్టేషన్ పేలి పాత రాళ్ళు రువ్వుతున్న పార్టీలను ఎదుర్కొనేందుకు పోలీసులు తమకోటిలోనుంచి తెలుస్తున్నది.

సర్వేయర్‌నుంచి వివిధభాగాల సేకరణ

చంద్రునిపై రెండవసారి నడిచి కాన్రాడ్, బీన్ తమ నౌకలో పునఃప్రవేశం

హ్యూస్టన్, నవంబర్ 20—

రోదసి యాత్రికులు ఛార్లెస్ కాన్రాడ్, అలెన్ బీన్ నేడు రెండవ సారి చంద్రోపరితలం మీద విజయవంతంగా నడక సాగించిన తర్వాత తిరిగి తమ "ఇంట్రెపిడ్" నౌకలోకి చేరుకున్నారు. ప్రకృతి రహస్యాలను వెల్లడించగల అమూల్యమైన ఎన్నో చంద్ర శిలలను సేకరించారు. అసంఖ్యాకమైన ఫొటోలు తీశారు.

తమకంటె రెండున్నర సంవత్సరాలుపైగా ముందు చంద్రుని చేరుకొని, తుపానుల సముద్ర ప్రాంతంలో వున్న సర్వేయర్ నౌకను కూడా అమెరికన్ అంతరిక్ష యాత్రికులు పరిశీలించి, దానిలోగల కొన్ని భాగాలను పూడదీసికొని భూమిమీదకు భద్రంగా తీసికొని వస్తున్నారు.

ఈ "ఇంట్రెపిడ్" నౌక నేటి రాత్రి 7.54 గంటలకు చంద్రమండలం నుంచి తిరుగుప్రయాణం కావలసివుంది. అయితే, చంద్రగాములు అనుకొన్న దానికంటె ముందుగానే తమ కార్య క్రమాలను పూర్తి చేయగలిగారు కారణంగా వారు అంతకంటె ముందుగానే చంద్రమండలం నుంచి బయలుదేరివచ్చు

చంద్రగాములు ఒక్కొక్క పర్యాయం మూడువుర గంటల చొప్పున రెండుసార్లు నడక సాగించారు కాని వర్షపు తీరును తీసే టెలివిజన్ కెమెరా పనిచేయకపోవడం వల్ల భూమి మీదగల కోట్లాది టెలివిజన్ ప్రేక్షకులకు విసుగు కలిగించింది.

కాన్రాడ్ బీన్ లిద్దరు 1967 ఏప్రిల్‌లో యాత్రికులు నేడు అనుకున్నదానికంటె చంద్రమండలంమీదగల తుపానుల సముద్రంలో దిగిన సర్వేయర్ నౌకను చేరుకొని కాస్త్రజ్ఞులను అమితాశ్చర్య తరితులను కావించారు. వారు వెలువిచ్చారను కూడా ఇచ్చారు

చంద్రగాములు సర్వేయర్ నౌకలోని టెలివిజన్ కెమెరాను, ఇతర భాగాలను పూడదీసి పరిశీలించి భూమిమీదకు ఎట్టుకొని వస్తున్నారు.

తుపానుల సముద్రంలో ఆగివున్న తమ నౌకలో నిన్నరాత్రి హాయిగా నిద్రించినట్లు వారు తెలియజేశారు.

తాము నేటి ఉదయం 6.55 గంటలకల్లా నిద్రనుంచి లేచామని కాన్రాడ్, అలెన్ బీన్ లిరువురు హ్యూస్టన్‌కు తెలియజేశారు.

చంద్రమండలంమీద తిరిగి నడక ప్రారంభం

కాన్రాడ్ నేటి ఉదయం 8.31 గంటలకు తమ "ఇంట్రెపిడ్" నౌకలో నుంచి చంద్రోపరితలం మీద అడుగు పెట్టారు. దీనితో చంద్రమండలం మీద

(మిగతా 2 వ పేజీలో)

ఎనిమిదిమంది మంత్రుల రాజీనామా

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంనుంచి

లక్నో, నవంబరు 20— ఉప ముఖ్యమంత్రితో సహా ఆరుగురు మంత్రులు నేడు యూ. పి. మంత్రివర్గం నుంచి రాజీనామా అయారు.

కార్మిక, ప్రణాళికా శాఖల మంత్రి శ్రీ నారాయణ్‌దత్. తివారి ప్రత్యేకంగా రాజీనామా లేఖను పంపగా, మిగిలిన అయిదుగురు మంత్రులు రాజీనామాలను కలిసి ముఖ్యమంత్రికి ఎంపారు.

రాజీనామా యిచ్చిన మంత్రులు: శ్రీ అతిక్వం రహమాన్, శ్రీ ఎస్ ఎస్. యాదవ్, శ్రీ పి. కె. శర్మ, శ్రీ అజీజ్ ఎజాజ్ సింగ్, ఉప ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి.

మరొకరిద్దరు కూడా రాజీనామా చేసి నేడు తెలుస్తున్నది

రాజీనామా యిచ్చిన మంత్రులు రాజీనామాలను ఆమోదింపవలసిందిగా కాసు బ్రహ్మానందరెడ్డి గోపాలరెడ్డికి సిఫారసు చేయగలరని ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా అన్నారు.



శ్రీ నటరాజ పిక్చర్ ప్యాలెస్, మచిలీపట్టణం

ఆహ్వానము

మా సినిమా థియేటరుకు

21-11-1969 తేదీ సాయంత్రం గం. 6లకు

కృష్ణా జిల్లా కలెక్టర్
శ్రీ చావలి శ్రీనివాసశాస్త్రిగారు ప్రారంభోత్సవం గావించెదరు

కలెక్టర్ సతీమణి
శ్రీమతి సి. ఎస్. మణిశాస్త్రి వెండితెరను ఆవిష్కరించెదరు

పూజ్యశ్రీ కాజ వెంకట్రామయ్య
ప్రొజెక్టరును స్విచ్ ఆన్ చేయుదురు.

ఉదయం థియేటరు ప్రాంగణంలో పేదలకు అన్నదానం నిర్వహించబడును.

పాలకుర్తి వెంకటరావు,
ప్రొప్రయిటరు.

శ్రీయుతులు కంతేటి శ్రీనివాసులు అండ్ సన్స్, వేమూరి కోదేశ్వరరావు, పట్టా అచినారాయణ గార్ల అభినందనములతో.



1969 నవంబర్ 21 శుక్రవారం
శ్రీహేమ్మలామ సంవత్సర కార్తీక శుద్ధ త్రయోదశి
త్రయోదశి: రా॥ 4-27 రేవతి: ఉ॥ 6-20
వర్జ్యం: రా॥ 2-43 నుంచి 4-24 వరకు

• • •

1969 నవంబర్ 22 శనివారం
శ్రీ హేమ్మలామ సంవత్సర కార్తీక శుద్ధ చతుర్దశి
చతుర్దశి: రా॥ 4-14 అశ్విని: ఉ॥ 6-52
వర్జ్యం: పా॥ 4-49 నుంచి 6-29 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రెండవ విజయం

చంద్రోపరితలానికి అవరోహిస్తూ అమెరికన్ చంద్ర యాత్రికులు కాన్రాడ్, బీన్ తమకు కనిపిస్తున్న మహాద్భుత దృశ్యాన్ని "ఎమేజింగ్, ఫాంటాస్టిక్, బ్యూటిఫుల్..." మొదలైన ఇంగ్లీషు మాటలతో వర్ణించారు. కాని వారి అనుభూతిని ఈ మాటలు కూడా మనకు పూర్తిగా తెలుపలేవేమో!

నిజమే, మానవుడు జన్మించేది భూమిపై, జీవించేది భూమిపై, మరణించేది భూమిపై. భూమివితప్ప మరొక లోకాన్ని స్వయంగా ఎరగడానికి అతనికి ఇటీవలివరకు అవకాశం రాలేదు అయినప్పుడు బొందితో మరొక లోకానికి వెళ్లగలిగిన మానవుల అనుభూతులను, వారికి కనబడే దృశ్యాలను వర్ణించడానికి మానవభాష చాలుతుందా? తమ నేర్పునంతా వినియోగించి వర్ణించినా, తను అనుభూతులను భూమిపై మానవులకు వారు అందజేయగలరా?

అనుభవైకవేద్యమైన ఒకానొక మహానుభూతిని పొందే అదృష్టం కాన్రాడ్, బీన్‌లకు పట్టింది. వారికి ముందు ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లకు పట్టింది.

రెండవసారిగా మానవులు చంద్రోపరితలంపై దిగారు, నడిచారు, అక్కడి శిలలను, ధూళిని సేకరించారు. త్వరలో వారు తిరిగి భూలోకానికి రానున్నారు.

మొదటిసారి మానవ చంద్రలోక యాత్ర కలిగించినంత సంచలనాన్ని ఈ రెండవ యాత్ర కలిగించడంలేదు నిజమే కాని, మేమిది వరకే పేర్కొన్నట్టు, వైజ్ఞానిక ప్రాధాన్యంలో ఈ రెండవ యాత్ర తక్కువదికాదు మొదటి దానికంటె రెండవది సంక్లిష్టమైనది.

తొలి చంద్ర యాత్రికులు చంద్రోపరితలంపై 21 గంటలసేపు వుండి, అందులో రెండు గంటలసేపు ఒక్కసారి మాత్రమే నడిచారు. వారు తమ నౌకను విడిచి 75 మీటర్ల దూరం మాత్రమే వెళ్ళారు. కాగా, అపోలో—12 లోని యాత్రికులు చంద్రోపరితలంపై 31 గంటలసేపు గడుపుతున్నారు; ఒక్కొక్కసారి మూడు గంటలసేపు పైగా, రెండుసార్లు నౌకను విడిచి చాలా దూరం నడిచారు.

వీటికంటె ముఖ్యమైనవి చంద్రోపరితలంపై కాన్రాడ్, బీన్‌లు అమర్చిన వైజ్ఞానిక పరికరాలు. భూగర్భంలోపలి చంద్ర గర్భంలో కంపనలు సంభవిస్తుంటాయా? భూమికి వలె చంద్రునికి అయెనోస్ఫియర్, మాగ్నెటోస్ఫియర్ వున్నాయా? మొదలైన వాటిని కనుగొని భూమికి తెలియజేసే పరికరాలను వారు అక్కడ ఏర్పాటుచేశారు. ఈ పరికరాలు సాధారణమైనవి కాక అణు విద్యుచ్ఛక్తి సహాయంతో పనిచేసేవి కావడం మరొక విశేషం. ఇందువల్ల అవి మరొక ఏడాది వరకు భూమికి వైజ్ఞానిక సమాచారాన్ని ప్రసారం చేయగల స్థితిలో వుంటాయి.

ఇంకొక విశేషం: అపోలో—12 నిర్దేశించిన స్థలంలో దిగడం 1967 ఏప్రిల్‌లో అమెరికా ప్రయోగించిన సర్వేయర్—3 "తుపానుల సాగరం" అనబడే ప్రదేశంలో దిగింది. దానికి దాదాపు అనుకున్న దూరంలోనే "ఇంట్రెపిడ్" చంద్రనౌక దిగింది. కాన్రాడ్, బీన్‌లు సర్వేయర్—3 వద్దకు నడచివెళ్లి, దాన్ని పరిశీలించారు దానిలోని కొన్ని భాగాలను వారు భూతలికి తీసుకురాబోతున్నారు. కడచిన రెండున్నర ఏళ్లలో అవి ఎట్టి మార్పులకు లోనైనాయో శాస్త్రజ్ఞులు పరిశోధించడానికి వీలు కలుగుతుంది.

ఈ ప్రయోగాలన్నిటివి నెరవేర్చడం వల్ల అపోలో—12 మరొక చరిత్రాత్మక ఘన విజయంగా భాసిల్లుతున్నది ఇటువంటివే అపోలో ప్రయోగాలు మరికొన్ని ముందుముందు జరుగబోతున్నాయి. ఇవి పూర్తి అయిననాడు చంద్రగోళానికి సంబంధించిన అనేక విషయాలు తెలియరాగలవు చంద్రగోళం, భూమి ఏ విధంగా ఆవిర్భవించాయి, ఎప్పుడు ఆవిర్భవించాయి మొదలైన విషయాలే కాక విశ్వ రహస్యాలు కూడా తెలియరావచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. గ్రహాంతర యాత్రలను ఈ ప్రయోగాలు మరింత సుకరం చేయబోతున్నాయికూడా. వాటిలో ఒకటిగా అపోలో—12 నిర్వహించిన పాత్ర విజయంగానే చరిత్రాత్మకమైనది.

"పార్టీలో ఐక్యతకు కృషి చేయండి"

శ్రీ ఎస్. కె. పాటిల్‌కు బొంబాయి కాంగ్రెసు కమిటీ విజ్ఞప్తి

బొంబాయి, నవంబర్ 20— కాంగ్రెసు సంస్థలోని రెండు వర్గాల మధ్య ఐకమత్యం పొడించడానికి మరి ఒకసారి ప్రయత్నించవలసిందని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేడు శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కోరింది.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన రిక్విజిషన్ సమావేశంలో అత్యధిక మెజారిటీ సభ్యులు ఆమోదించిన తీర్మానంలో ఈ చివరి దశలోనూ, బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశంలో అర్థిక కార్యక్రమాన్ని అమలు పరచడానికి రెండు వర్గాలు ఆమోదించినందున ఐకమత్యం పాదినకు తీవ్ర ప్రయత్నాలు తప్పకుండా చేయాలని తెలియజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించడం దురదృష్టకరమైనదే కాకుండా, అత్యంత దాదాపరమైనదని ఆ తీర్మానంలో తెలియజేశారు.

సమావేశానికి శ్రీ ఎ. కె. హంగల్ అధ్యక్షత వహించారు. హాజరైనవారిలో శ్రీయుతులు ఎస్. కె. పాటిల్, కె. కె. షా, పి. జి. జోగ్, ఎ. ఎస్. నాయక్‌లోషి, అదం అదిల్, శివాజీ, అడ్వకేట్ విట్టేలు కూడా ఉన్నారు.

ఆ తీర్మానంపై శ్రీ పాటిల్ ప్రసంగిస్తూ ఐకమత్యం పాదించడానికి అన్నిప్రయత్నాలు చేస్తానని చెప్పారు.

శ్రీ కె. కె. షా, ఇతరులు తీర్మానాన్ని బలపర్చి, కాంగ్రెసులో ఐకమత్యం తిరిగి రావలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు.

మొత్తం 76 మంది సభ్యులలో 62 మంది సమావేశంలో పాల్గొన్నారు.

చంద్రోపరితలంపై రెండవసారి కాన్రాడ్, బీన్‌ల నడక ముగింపు

(1 వ పేజీ తరువాయి)

అపోలో-12 యాత్రికులు రెండవ పాదనడక ప్రారంభమైంది.

చంద్రలోకం నుంచి కాన్రాడ్ సంభాషణ

కాన్రాడ్ నేటి ఉదయం రెండవ తపాగా తాను నౌకలో నుంచి విద్యుదయస్కాంత మండలానికి దిగి వారం పెట్టగానే ఇలా చెప్పాడు:

"హ్యూస్టన్! అంతా బాగా వుంది. నే నిప్పుడు చంద్రోపరితలం మీద అడుగు పెట్టాను."

తర్వాత బీన్ కూడా తాను నౌకలో నుంచి నేటి ఉదయం 8.40 గంటలకు చంద్రోపరితలం మీద దిగి, కాన్రాడ్‌ను కలుసుకొని నడక సాగించాడు.

కాన్రాడ్, అలెన్ బీన్ నిన్న మహాద్భుతమైన ప్రయోగం జరిపినప్పటి కంటె నేడు ప్రశాంతంగా వున్నారు. వారు తమ కెమెరాలను చంద్రోపరితలం వైపుకిందకు త్రిప్పి వుంచారు.

అమెరికా రోదసీ యాత్రికులు ఛార్లెస్ కాన్రాడ్ అలెన్ బీన్ నిన్న రాత్రి చంద్రమండలం మీద నిద్రించారు. నిన్న వారు చంద్రమండలం మీద దిగే అత్యద్భుత ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించారు. కాని, చంద్రోపరితలం భోరోలను తీయడానికి "లెబిలిన్" కెమెరాను సరిగా త్రిప్పడంలో వారు విఫలులైనారు.

ఈ ఇరువురు రోదసీ యాత్రికులు చంద్రమండలంమీద దిగి, తుపానుల సముద్రాన్ని వారు గింబలవాలు పట్టారోనని ఆలోచిస్తూ తమ తర్వాతి అత్యంత ఉత్సాహభరితులై వున్నారు.

తాము నేడు త్వరగా మేల్కొని, భూమండలానికి పొడగున వున్న చంద్రగోళాన్ని పరిశీలించడంలో విమర్శులం కాగలమని హ్యూస్టన్‌కు తెలియజేశారు.

నిన్న "లెబిలిన్" కెమెరా పనిచేయక పోవడంతో చంద్రమండలం నుంచి అపూర్వ చిత్రాలను ప్రసారం చేయక పోవడంతో ప్రపంచంలోని కోట్లాది టెలివిజన్ ప్రేక్షకులు ఆశాభంగం చెందారు.

"లెబిలిన్" కెమెరా బహుశా సూర్యుని వైపు త్రిప్పబడి పనిచేసివుండకపోవచ్చునని అవి పొంతకేక వివరులు తెలియజేస్తున్నారు.

"ఇంట్రెపిడ్" నౌకలోని యాత్రికులు "ఇంట్రెపిడ్" నౌక చంద్రోపరితలంమీద దిగుతూ, రాకెట్లను ప్రేల్చి కొన్నప్పుడు చెదిరిపోయివుండవచ్చునని అభిప్రాయపడుతున్నారు.

కాన్రాడ్, బీన్ అయిదు గంటలు మాత్రమే నిద్రపోయినప్పటికీ, వారిద్దరు అప్రమత్తంగానే వున్నారు. వారు మాట్లాడిదం ఎప్పుడూ ఆపలేదు. తమకు కలిగిన ప్రతిభంను గురించి వారు వర్ణిస్తూనే వున్నారు.

భూగర్భశాస్త్రం ప్రకారం చంద్ర శిలలను పరిశీలించడంలో ఇద్దరు రోదసీయాత్రికులు నిమగ్నులైనారు. వారు ఎప్పటికప్పుడు తమ అనుభవాలను గురించి సమాచారం సంపుతునేవున్నారు.

చంద్ర శిలలను పరిశీలించడంలో చిక్కులను ఎదుర్కొనవలసివస్తున్నదని, వాటి అంచులు తుప్పరగా త్రిప్పడానికి అనువుగా లేవని వారు ఫిర్యాదుచేశారు.

ఒక చిన్న పిరంపట్టు ఒక గుర్రాలబండి గిరగిర్లిప్పి, దాని ధ్వనిని సమాచారచేసి, గుర్తించాలని హ్యూస్టన్ అధికారులు కాన్రాడ్‌ను కోరారు.

బీన్ తమ శిబిరానికి సమీపంగా వున్న ఒక క్రేటరు వైపు పెరుగుతూ కాన్రాడ్ చంద్రవాతావరణాన్ని పరిశోధించే యంత్రంతో ప్రయోగాలు జరిపాడు.

అటుపిమ్మట కాన్రాడ్ క్రేటర్‌లో పేస్కోప్ ఇండికేటర్ ద్వారా గుర్తించడానికి అవసరమైనంత సంతలాన్ని కలిగించే ఒక శిలను కాన్రాడ్ దొర్లించాడు.

బీన్ కొన్ని స్థితిమైన శిలను, రాత్రియు పరికరాలను ఫోటోలు తీశారు.

కృత్రిమ ఆకారంలోగల గులకరాళ్ళ ఫోటోలను కూడా వారు తీసారు.

తర్వాత వారిద్దరు తమ స్థావరానికి వచ్చి చంద్రునిపై మానవుని విజయం

తంతి తపాలా శాఖచే స్మారక తపాలా బిళ్ళ విడుదల

న్యూఢిల్లీ, నవంబర్ 20— అపోలో—12 చంద్రనౌక నిన్న చంద్రునిపై దిగిన సందర్భంలో అక్టోబర్ 20 న తేదీన చంద్రునిపై మానవుడు విజయం సాధించినందుకు స్మారకచిహ్నంగా భారతీయ తంతి తపాలాశాఖ నిన్న ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేసింది.

20 పైసల ఆ తపాలా బిళ్ళపై చంద్రోపరితలంపై మానవుడు నిల్చున్న చిత్రాన్ని ముద్రించారు.

కాన్రాడ్, బీన్ విద్దరు తెలియజేశారు.

తమ "లెబిలిన్" కెమెరా మీద త్రిప్పకొన్నదుమ్ముకు వారు దులిపివేశారు.

తమ కెమెరా కొన్నిచోట్ల వంగిపోయిందని, చంద్రమండలంమీద దిగుతూ వుండగా పెక్కుసార్లు కుదుపు ఇవ్వడంవల్ల అలా జరిగివుండవచ్చునని వారు చెప్పారు.

ఏమైనప్పటికీ కాన్రాడ్ ఉత్సాహవంతుడై ఉల్లాసంగా వున్నాడు. "అది మనోహరం, అది వంచిలో వుంది అని" అందు అన్నాడు.

వారు సర్వేయర్ నౌకలోని కొన్ని భాగాలను ఊడదీసుకొని భద్రంగా దాచుకొన్నారు. వారి ఆ విడిభాగాలను భూమి మీదకు తిరిగి వస్తారు.

"ఆర్థిక పురోగతికై ఆస్తి హక్కును మార్చాలి"

ఇందుకు రాజ్యాంగాన్ని సవరించాలని కాంగ్రెసు సోషలిస్ట్ ఫోరమ్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 20— "ఆస్తి హక్కు"ను గురించి రాజ్యాంగంలో పొందుపర్చిన అంశం, సాంఘిక, ఆర్థిక మార్పులు తీసుకురావడానికి కాక అడ్డంకిగా తయారైనందున, ఆ అంశాన్ని మార్చివేయడానికి తాము పోరాడతామని "కాంగ్రెస్ సోషలిస్టు ఫోరమ్" వారు నేడొక తీర్మానం ప్రకటించారు.

ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. సమావేశం జరుగుతున్న సందర్భంగా ఈ "కాంగ్రెస్ వర్గపోరాటంలోనున్న సమస్యలు" అన్న శీర్షికింద ఒక తీర్మానం చేశారు.

తుపాకేశ్వర్ కాంగ్రెస్ మారించినట్లు నిర్దిష్ట వ్యవధిలో ప్రజల కనీస ప్రాతకామన్లు తీర్చేటట్లుగా సాంఘిక ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన పరివర్తనలను తీసుకురావాలని ఈ "ఫోరమ్" కోరింది.

"ఆస్తి హక్కు" లాటి హక్కులను రాజ్యాంగ హక్కులుగా వుండేటట్లు అనుమతి తరువాత అది కోరింది. ఈ హక్కును రాజ్యాంగ బద్ధం చేయడం ద్వారా అంతు పొంతులేని లిటిగేషన్‌కు దారితీసి, దేశంలో ఈ లిటిగేషనే ఒక పెద్ద సమస్యగా మారిపోతుందని "ఫోరమ్" చెప్పింది. తద్వారా ప్రతి సాంఘికార్థిక మార్పులను నిష్ఫలించే పురిటి నొప్పులని అది పేర్కొంటూ పోతుందని చెప్పింది.

ఈ తీరన్నాన్ని శ్రీయుతులు కె. హనుమంతయ్, ఆర్. కె. సిన్హా, ఆర్. కె. గణేష్, హెచ్. డి. మాలవీయ ఎత్తుకుని విడుదల చేశారు. శ్రీ మాలవీయ బోధిస్తు ఫోరమ్ కన్వీనరు.

"కాంగ్రెస్‌లోని ప్రస్తుత సంక్షోభం శీతలం ఏదో చిలికకాదని, అది పుట్టుకొస్తున్న కొనసాగుతున్న సంక్షోభం, ఆర్థిక పురోగతి పొందడంకోసం, పురోగతి సాధించడం ఎరుతున్న పురిటి నొప్పులని ఆ తీరన్నాన్ని చెప్పింది. 1907 లో సూరత్ కాంగ్రెస్ నాటి మహోద్రిక్త వర్గంలో పోల్చుకుంటే నేటి విభేదాలు పెద్దవనుకోవనవి ఆ తీరన్నం చెప్పింది

న్యూఢిల్లీ, నవంబరు 19వ తేదీ రాత్రి జరిగిన విమాన ప్రమాదంలో పదునాల్గు మంది దుర్మరణం చెందారు.

ఇతర పార్టీలపై కాంగ్రెసు పరిణామాల ప్రభావం

—రాజస్థాన్ ముఖ్యమంత్రి వివరణ

జైపూర్, నవంబర్ 20— కాంగ్రెసు సంస్థలో వచ్చిన పరిణామాల ప్రభావం, ఇతర రాజకీయ పార్టీలమీద, గ్రూపులమీద తప్పకుండా ఉంటుందని, వాటి పునాదులకూ సవాళ్ళు కలిగిస్తాయని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అన్నారు.

ఉదయపూర్‌లో గత రాత్రి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం క్రింద దేశంలో గొప్ప విప్లవం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఏవి వాస్తవమైన కాంగ్రెసు అనే విషయం గురించి గందరగోళం కొంత కాలం కొనసాగుతుందని, అయినప్పటికీ, అంతిమంగా మెజారిటీ గ్రూపు వాస్తవమైన కాంగ్రెసుగా నిలబడుతుందని, అ గ్రూపు మాత్రమే పార్టీ పతాకానికి, ఎన్నికల చిహ్నమైన కాడి జోడెద్దుల చిహ్నానికి హక్కులు కలిగివుంటుందని శ్రీ సుఖాడియా చెప్పారు.

శ్రీమతి గాంధి కమ్యూనిస్టుల ప్రభావంలో ఉందన్న ఆరోపణను ఆయన ఖండించారు.

రాజస్థాన్ ప్రధాన మంత్రి అందను నిలబడి ఉందని, అదే నాయకత్వం మాత్రమే కాంగ్రెసును ముందుకు తీసుకుపోతుందని శ్రీ సుఖాడియా స్పష్టంచేశారు.

కాంగ్రెసులో ఐకమత్యం కాపాడుకొంటున్నామని, కాని, రోజువారీగా విభాగాలకు దారితీసే ఐకమత్యం తాము కోరడంలేదని, సంస్థను, ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే ఐక్యతకోసం తాము కొరుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

పౌర సంబంధాల శాఖమంత్రి శ్రీ హీరాలాల్ దేవ్ పురా కూడా ప్రధాని వల్ల తమ పదవులు కోల్పోవడం జరిగిందని అయన ఉద్ఘోషించారు.

శ్రీమతి వైలెట్ ఆల్వా ఆకస్మిక మృతి

(1వ పేజీ తరువాయి)

వ్యక్తిక పరిపాలన, తరువాత దాన్ని ఇండియన్ ఉమన్‌గా మార్చారు. 1950 లో ఉజిస్ట్ వెళ్ళిన భారత వ్యక్తికా ప్రతినిధి వర్గంలో శ్రీమతి ఆల్వా మొదటి భారత మహిళ. 1952 లో అమెను అఖిల భారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభ స్థాయీసంఘానికి ఎన్నుకున్నారు.

1946 లో బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌కు పోటీలేకుండా ఎన్నికైనవారు శ్రీమతి ఆల్వా. 1947 అక్టోబర్ బొంబాయి శాసనసభకు నామినేట్ అయారు. 1948-1954 మధ్య కాలంలో అమె జాతీయ కాంగ్రెసుకు ప్రసిడింగ్ ఆఫీసరుగా వుండేవారు. కేంద్ర పార్టీ పెన్షన్స్ బోర్డు సభ్యురాలుగా వున్నారు.

శ్రీమతి ఆల్వా బహుభాషాపండిత. ఇంగ్లీషు హిందీ, మరాఠీ, గుజరాతి, కొంకణి భాషలు అనర్గళంగా మాట్లాడగల వక్త. స్పెయిన్‌తో అమెకు పరిచయం వుంది.

శ్రీమతి ఆల్వాకు పంపు సంక్షేమ కార్యకలాపాలంటే ఎంతో శ్రద్ధ. కార్మిక సంక్షేమ సంస్థ నొకదానికి అమె వ్యవస్థాపకత్వం అధ్యక్షురాలు వున్నారు. 1934 లో అమె రంగూన్‌లో జరిగిన బహుళరాష్ట్రసమితి తొమ్మిదవ సమావేశ ప్రతినిధిగా వెళ్ళారు. దాదాపు, అందుకు సంబంధించిన సమస్యలలో అమె కృషి అనన్యసాధ్యమైనది. శ్రీమతి ఆల్వా అంతర్జాతీయ మహిళా ఫెడరేషన్‌కు అధ్యక్షురాలుగా కూడా ఎన్నికైనారు.

గత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల అనంతరం శ్రీమతి ఆల్వా తన రాజ్యసభ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. కొద్దిరోజుల క్రితమే ఈ రాజీనామాను సమర్పిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిర్ణయానికు తన సహకారం వుంటుందని, రాజ్యసభలో కాంగ్రెసు పార్టీ సభ్యురాలుగానే వేస చేయగలనని చెప్పారు.

అయితే, శ్రీమతి ఆల్వాను మంత్రి వర్గంలోనో, లేదా ఒక రాష్ట్ర గవర్నర్‌గానో నియమించవచ్చునని లాటి విర్గాలో నిరసర్పింది కూడా.

మొన్న మంగళవారం నాడే రాజ్యసభ సభ్యులు, ప్రధాన మంత్రి, ప్రెసిడింగ్ ఆఫీసరుగా శ్రీమతి ఆల్వా శక్తిసామర్థ్యాలకు జోహారు అర్పించారు.

ఈ రోజు ఉదయం శ్రీమతి ఆల్వా ఆకస్మిక మరణవార్త వినగానే ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, కేంద్ర మంత్రులు శ్రీ జగజీవన్ రామ్, శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్, శ్రీ జోకిం అల్వాను ఈ విషాదసమయంలో ధైర్యగరాన్ని అందజేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనలో చెప్పారు.

అంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్, మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర, పశ్చిమ బెంగాల్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ముజుందార్ ప్రభృతులు అనేకమంది సంతాప సందేశాలు పంపించారు.

పూడ్చలేని నష్టం

రాష్ట్రపతి సంతాపం

మధురై, నవంబర్ 20— శ్రీమతి వైలెట్ ఆల్వా మరణ వార్త విని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విస్మయం ప్రకటించారు.

శ్రీమతి ఆల్వా రాజ్యసభలో అత్యున్నతమైన ప్రజా స్వామ్య సంప్రదాయాన్ని కాపాడుతూ వచ్చారని, అమె మృతి తమకో పెద్దమంది వ్యక్తిగత నష్టంగా భావిస్తామని, ఈ క్లిష్ట సమయంలో దేశానికి అమె మృతి పూడ్చలేని నష్టమని అయిన సంతాపాన్ని ప్రకటించారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కడపున శ్రీమతి ఆల్వా లౌకికభావాలపై వున్న గుర్తాన్ని వుంచారు.

ఉభయసభల వాయిదా

శ్రీమతి ఆల్వా మృతికి సంతాపం ప్రకటించిన అనంతరం వారు మెంటు ఉభయ సభలు నేటికి వాయిదా పడ్డాయి.

లోకసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ శ్రీమతి ఆల్వా మరణ వార్తకు విస్మయపడ్డామని, అమె భారత దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వృద్ధి కావడానికి ఎనలేని సేవచేశారని జోహారు అర్పించారు.

అటు రాజ్యసభలో అధ్యక్షులు శ్రీ హిదాయతుల్లా మాట్లాడుతూ శ్రీమతి ఆల్వా తన ఉన్నత శీలతతో, నిర్భీతితో, స్వతంత్ర శక్తితో సభ్యులందరి గౌరవాదరాలను, ప్రేమను దూరగొన్న వ్యక్తి అని అభివర్ణించారు. లోకసభలో కాంగ్రెసు ప్రతినిధి నాయకులు శ్రీ రామ్‌సుభగ్‌సింగ్, రాజ్యసభలో కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యుడు శ్రీ మిత్రా శ్రీమతి ఆల్వా కృషికి జోహారు అర్పిస్తూ అమె మృతికి సంతాపం ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతాపం

శ్రీమతి ఆల్వా రాజ్యసభ అధ్యక్షురాలుగా గొప్పగా ఉన్నవనుమదూరు. అమె మృతి వ్యక్తిగత లోటుగా భావిస్తున్నా. ఆల్వా దంపతులు నాకు దాదాపుగా తెలుసు. శ్రీ జోకిం అల్వాకు ఈ విషాదసమయంలో ధైర్యగరాన్ని అందజేస్తున్నా"నని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనలో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్, మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర, పశ్చిమ బెంగాల్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ముజుందార్ ప్రభృతులు అనేకమంది సంతాప సందేశాలు పంపించారు.

"తీలికతో కాంగ్రెస్ పరపతి పెరిగింది"

కేంద్ర మంత్రి అభిభాషణ

న్యూఢిల్లీ, నవంబర్ 20— కాంగ్రెస్ చీలికం వల్ల, కాంగ్రెసు ప్రజలలో పరపతి పెరిగిందని, తద్వారా సంస్థ తన పోయిన్టు విధానాన్ని అమలుపరుచుటానికి తగ్గ వ్యక్తులూ, నిశ్శబ్దులైన పాలనంగా రూపొందించిందని కేంద్ర సమాచారశాఖ సహాయ శ్రీ గుజ్రాల్ అన్నారు.

శ్రీ గుజ్రాల్, ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశం సందర్భంగా విడుదలకావున్న "పాంపీరీ"లో ఒక వ్యాసంద్వారా పై మాటలు చెప్పారు.

ఆగ్రాలో గఫార్‌ఖాన్‌కు ఘన సన్మానం

ఆగ్రా, నవంబర్ 20— ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ మీరట్ నుంచి విమానంలో నిన్న ఇక్కడకు వచ్చినప్పుడు పోయా విమానాశ్రయంలో అయనకు ఘనస్వాగతం లభించింది.

ఆగ్రా మేయరు శ్రీ కన్హయ్‌లాల్ జైన్ ఆగ్రా ప్రజల తరపున ఖాన్‌ఖాన్‌కు పూలమాలను సమర్పించారు. వక్కని దుస్తులలో వచ్చిన విద్యార్థినులు అయనకు హారతి యిచ్చారు.

పరిహద్దు గాంధీ విమానాశ్రయం నుంచి నగరపాలక కార్యాలయ హౌస్‌కు వెళ్ళారు. అనేక రాజకీయ పార్టీల విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు అయనను కలుసుకున్నారు.

తరువాత రామ్‌లీలా మైదానంలో జరిగిన విద్యార్థుల సమావేశంలో శ్రీ గఫార్‌ఖాన్ ప్రసంగించారు. జాతీయ భావాన్ని ఎంపొందుకొని దేశాన్ని కాపాడవలసిందని అయన ఉద్బోధించారు.

ఎ. ఐ. సి. సి. సభ్యులకు శ్రీ నిజలింగప్ప లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 20— ఢిల్లీలో ప్రధానివర్గం జరిపే ఎ. ఐ. సి. సి. సమావేశానికి శ్రద్ధగల కాంగ్రెసు అభ్యర్థులు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఎ. ఐ. సి. సి సభ్యులకు ప్రధాన లేఖ వి ముఖ్య విశేషాలను ఈ దిగువ యిస్తున్నాం:

భారత జాతీయ కాంగ్రెసు చరిత్రలో అత్యంత విషాద సమయంలో నే నీ లేఖ వ్రాస్తున్నాను. సంస్థను బలహీనపరిచి, నాశనం చేయడానికి ప్రయత్నించిన స్వాతంత్ర్య శత్రువుల నుంచి వచ్చిన అనేక దాడులను తట్టుకొని సంస్థ నిలబడింది, కాని ఇప్పుడు సంస్థ పునాదులనే నమ్మ చేసే ప్రయత్నాలలాటి ఇంతకు ముందు మనం ఎదుగం.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశం నుంచీ సంస్థకు ఈ అసాధారణ పరిస్థితి ఏర్పడింది: అని చెబుతూ రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా అభ్యర్థి నియామకం లగడపాటుగా ఏర్పడిన పరిణామాలను శ్రీ నిజలింగప్ప అ లేఖలో ఉటంకించారు. "స్వేచ్ఛా ఓటింగ్" హక్కును ప్రోత్సహించడం ద్వారా ప్రధాన మంత్రి కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు చేయడాన్ని ఎలా ప్రోత్సాహపరిచింది అయన వివరించారు. ప్రజాస్వామిక పద్ధతులకుగా వుంటూ ఇంతటి "పద్ధ క్రమశిక్షణా రాహిత్యాన్ని" ప్రదర్శించడం ఏ దేశ చరిత్రలోనూ, ఎప్పుడు చరిత్రలోనూ చూడలేమని అయన అన్నారు.

ప్రస్తుతి సమ్మణంలో, పోటీలేం కావాలా, లేదా అన్నదానిపైనేనని, పెత్తందారీ తనాన్ని ఎదుర్కొనడమా లేదా అన్నదానిపైనేనని ప్రధాన మంత్రి యిటీవల కాంగ్రెసు వాదులకొక ఉత్తరం వ్రాశారు. కాని వాస్తవం అది కాదని శ్రీ నిజలింగప్ప అన్నారు. ఇది సిద్ధాంత రంగా కాకపోవని అయన అన్నారు. ఉన్నవారు, లేనివారికి మధ్య సమ్మణ అంతకంటే కాదన్నారు. ప్రధానమంత్రి పెనుకనున్న వ్యక్తులను పరిశీలిస్తే, పోరాటాన్ని గూర్చి వారు చెప్పేవాదన ఎంత పేలవమయిందో అయనకనిపిస్తుందని అయన అన్నారు. ఇలు పంచనూ, ఆలు ప్రమిత్వంలోనూ పంపుర్వాలు కొరాన్ని తన చేతుల్లో పెటుకోవాలన్న వాంఛే ఈ సమ్మణకు కారణమని శ్రీ నిజలింగప్ప అన్నారు. ప్రజాకుల జాతీయకరణ తర్వ అమెరికనుకొన్న కొత్త నిర్ణయమేమీ కాదన్నారు. 1947 నుంచి ఆ లక్ష్యంతోనే కాంగ్రెస్ పనిచేస్తున్నదు. ఈ దృష్ట్యానే కాంగ్రెస్ తొగర ఇందిరాగాంధీ ప్రజాకుల, అనేక స్టేటు ప్రజాకులను, జీవిత భీమాను జాతీయం చేసి వుంచన్నారు. ఇవన్నీ శ్రీమతి ఇందిరాగాంధి హయాములు ముందే ఏనాడో జరిగియున్నాయి. ఇప్పటికి 14 బ్యాంకులు జాతీయం చేశామని చెప్పిన ఇందిర, ఇంతవరకు ఆ తరువాత అర్థ లేమిలో ప్రకటించుకోలేకపోయింది. ఈ జాతీయ తరణ ద్వారా తనకు వచ్చే లాభమేమిటో పేపరాయ తెలుసుకోగోరుతున్నారు. ఇటీవల కాంగ్రెసులో లసామందిన దళ స్వాతంత్ర కార్య క్రమాన్ని అనుసరవర్తుకుంటా శ్రీమతి గాంధి తన్నుందుకు ఉన్న ఎద్దరిని చూసి కాంగ్రెసులో వి విశమైన సోషలిస్టుంలా పిస్తు పోతున్నారని శ్రీ నిజలింగప్ప అన్నారు.

శ్రీమతి గాంధికి కమ్యూనిస్టుల మద్దతు

ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు వివరణ

లక్నో, నవంబర్ 20— గత ఆగస్టునెలలో కాన్పూర్ నమర్పించిన 15 అంశాల కార్యక్రమాన్ని చేపట్టినట్లయితే శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని తమపార్టీ బలపరుస్తుందని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆ అంశాలలో కొన్నింటిని శ్రీమతి గాంధీ అమలు జరిపితే, అమెపట్ల తమకు విశ్వాసం ఉంటుందని అయన అన్నారు.

నిన్న ఇక్కడ వర్తికాగోష్ఠిలో మాట్లాడుతూ, ఆకార్యక్రమంలోని అన్ని అంశాలను

కృష్ణాడెల్టాలో 4 లక్షల ఎకరాలలో దాళ్వాసాగు

నీరు సప్లయి చేయడానికి ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 20—

ఈ సంవత్సరం కృష్ణా, గుంటూరు జిల్లాలలో వరదలకు తీవ్రమైన నష్టం జరిగిన దృష్ట్యా, కృష్ణా డెల్టాలో ఈ సంవత్సరం రెండవ పంటకు నాలుగు లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయడం జరుగుతుందని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఎస్. సిద్ధారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

ఆ నాలుగు లక్షల ఎకరాలలోను 2.5 లక్షల ఎకరాలు మామూలుగా దాళ్వా సాగు చేసేవి, మిగిలిన 1.5 లక్షల ఎకరాలు అదనంగా దాళ్వా పంట వేసేవి. వచ్చే సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి తాగునీరు పేరువంపించాలని అయన చెప్పారు.

కృష్ణా జిల్లాలో 2.31 లక్షల ఎకరాలు, గుంటూరు జిల్లాలో 90 వేల ఎకరాలు, పశ్చిమ గోదావరి జిల్లాలో 15 వేల ఎకరాలు దాళ్వాసాగుకు నీరు సప్లయి చేస్తారు.

ఈ విధ్యుయాన్ని మంత్రి నిన్న ఏర్పాటు చేసిన సమావేశంలో చేశారు. ఆ సమావేశంలో ఇరిగేషన్ శాఖ కార్యదర్శి, నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీరు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో దాళ్వాసాగుకు ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని శ్రీ దామోదర గోపాలకృష్ణయ్య తెలియచేశారు. శ్రీ గోపాల కృష్ణయ్య ముఖ్యమంత్రిని నెరుకలమనుకొని అధ్రాంతం భూములకు నీరు విడిచి పెట్టాలని కోరారు.

నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వల క్రింద భూములకు నీరు సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నుంచి నెహ్రూ అవార్డును స్వీకరించిన తర్వాత శ్రీ గఫార్ ఖాన్ ప్రసంగిస్తున్న దృశ్యం

ఆకాశవాణికి అఖిలపక్ష కార్పొరేషన్

సంయుక్త సోషలిస్టుపార్టీ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 20—

అఖిలిండియా రేడియో (ఆకాశవాణి) స్వతంత్ర పద్ధతుల్లో పనిచేసేటందుకు ఒక కార్పొరేషన్ ఏర్పాడాలని సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ ఒక తీర్మానంలో కోరింది. ఈ కార్పొరేషనులో కార్మికులకు కార్యాలయాలకు రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం వుండాలని సూచించింది.

కాంగ్రెసులో చీలిక అనంతరం రేడియో ఇందిరా గాంధీ అమె గ్రూపు ప్రయోజనాల కోసం ఎన్నడికన్న ఎక్కువగా వినియోగపడుతుందని ఆ తీర్మానం ఆరోపించింది. ఎస్.ఎస్.పి ప్రకటనలను తప్పుగా రిపోర్టు చేస్తున్నదని చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం గత 24 సంవత్సరాలుగా రేడియోను దుర్వినియోగం చేసిందని చెప్పింది.

మద్రాసు, నవంబరు 20— ప్రధాని ఇందిరాగాంధీ అమెరికాలో 22, 23 తేదీలలో ఎఐసిసి సమావేశానికి హాజరయ్యే నిమిత్తం తమిళనాడుకు చెందిన అయిదుగురు ఎఐసిసి సభ్యులతో సహా సుమారు వందమంది కాంగ్రెసు నాయకులు నిన్న ఇక్కడ నుంచి రైలులో ఢిల్లీ వెళ్ళారు.

దండకారణ్య ప్రాజెక్టు

కోరాపుట్ జిల్లా బరిస్పా, పాపడహ డిక్కా రోడ్ మీద కి.మీ/4 వైపున పద్ధ చిత్రాంగిలాపై ట్రైనింగ్ వర్క్షాపుతో సహా పవర్ హౌస్ బిల్డింగ్ నిర్మించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పెద్దపల్లి డివిజన్, ఉమర్‌కోట్ వారిచే పెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 1,31,019/-. పెండరు ఫారం ఖరీదు రు 10/ ఇతరవివరములకు 12.11.69 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

davp 595 (60)/69

తంతి - త్రిపాలా శాఖ

బ్యారిక్ హెడ్ సి ఓ మరియు టి టి.లో భవనము నిర్మించుటకు పెండర్లు ఆహ్వానించుట మరియు తిరుకొనుటకు రుసుం గడువు తరువాత 20.12.1969 మరియు 22.12.69 తేదీలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (సి ఆర్ టి) నెం. 28, రేస్ కోర్సు రోడ్, బెంగుళూరు-1 వారిచే పొందగలందైనవి. ఎస్టిమేటు విలువ రు. 5 12 0 4/- ఎర్నెస్ట్ మనీ రు. 10 241/-. పెండరు ఫారం ఖరీదు రు. 1/- ఇతర వివరములు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి నోటీసులో మార్చేమీ లేదు

davp 710 (509)/69.

"వామపక్ష కమ్యూనిస్టుల పలుకుబడితగ్గుతుంది"

శ్రీమతి గాంధీ నాయకత్వం ప్రాధాన్యత గురించి

త్రిపుర ముఖ్యమంత్రి వివరణ

కలకత్తా, నవంబర్ 20— శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం, కాంగ్రెసు పార్టీని పునర్జీవింప జేయడానికోగాక, కీలకమైన దేశంలోని తూర్పు ప్రాంతంలో అతివాద కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని అరికట్టడానికి కూడా తోడ్పడుతుందని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ సచీంద్రలాల్‌సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొనడానికి వెళుతూ అగర్తలా నుంచి నిన్న మధ్యాహ్నం విమానంలో శ్రీ సింగ్ ఇక్కడకు వచ్చారు. డమ్ డమ్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అయన ఈ విషయం చెప్పారు.

కాంగ్రెసు నాయకత్వంలో అసంతృప్తి పోవాలనీ, పనిచేసే పద్ధతి మెరుగుపడాలనీ, ముఖ్యంగా పశ్చిమబంగాలలో శ్రీమతి గాంధీ నాయకత్వం అగత్య రేకెత్తించిందని అయన చెప్పారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశానికి త్రిపుర నుంచి ఎన్నికైన ఏడుగురు ఎ. ఐ. సి. సి. సభ్యులు హాజరౌతారని శ్రీ సింగ్ తెలియజేశారు.

సమావేశానికి హాజరు కావలదని శ్రీ నిజలింగప్ప ఇచ్చిన టెలిగ్రామును సమాధానం పంపించారా? అని అడిగిన ప్రశ్నకు, శ్రీ నిజలింగప్ప ఇంత తమ పార్టీ నాయకుడు కనుందువల్ల సమాధానం పంపవలసిన పనులే లేదని ముఖ్యమంత్రి అన్నారు.

కంచికచర్ల గ్రామ పంచాయతీ

పెండరు నోటీసు

ది 25.11.69వ తేది సాయంత్రం 4.00ల వరకు దిగువన పంతకము చేసినవారి పల్ల కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయములో కింద సుదహరించిన పనులకు సీల్డు పెండరు స్వీకరించబడి హామీతో పెండరుదారు సమక్షములో అదే రోజు సాయంత్రం గం. 4.30 లకు సీల్డు పెండరు తెరవబడును. పెండరుతో పాటు 5% డిపాజిట్ పెండరు డిపాజిట్ రొక్కరూపంలో పంచాయతీ ఆఫీసులో చెల్లింపవలెను. ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకునేది

వ.నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్
		రూ.	రూ.
1.	హాస్పిటలు బజారులో కల్వర్టు కట్టుట	3000.00	150.00
2.	శ్రీ జె సీతారామయ్యగారి యింటివద్ద నుండి శ్రీ పండాడు పరి పుల్లయ్య యింటివరకు మట్టి క్వారీరన్నింగ్ రోడ్డు వేయుట	1400.00	70.00
3.	శ్రీ వి. కృష్ణమూర్తిగారి యింటివద్ద నుండి శ్రీ అక్కిరాజు వెంకటేశ్వరరావుగారి యింటివరకు మట్టి క్వారీ రన్నింగ్ రోడ్డు వేయుట	1400.00	70.00
4.	శ్రీ పి.రా అంకమ్మగారి యింటివద్దనుండి శ్రీ వి రామయ్య యింటివరకు మట్టి క్వారీ రన్నింగ్ రోడ్డు వేయుట	1400.00	70.00
5.	కొత్తమాలపరిలో శ్రీ వి. వెంకటయ్య యింటివద్ద నుండి శ్రీ వి. పరిపయ్య యింటివరకు మట్టి క్వారీ రన్నింగ్ రోడ్డు వేయుట	700.00	35.00
6.	కొత్తమాలపరిలో శ్రీ వి. హెచ్. సుబ్బయ్య యింటివద్ద నుండి శ్రీ వి. బిక్షాలు యింటివరకు మట్టి క్వారీ రన్నింగ్ రోడ్డు వేయుట	700.00	35.00
7.	కొత్తమాలపరిలో శ్రీ వి. పాపయ్య యింటివద్ద నుండి బాలపరికు మట్టి క్వారీ రన్నింగ్ రోడ్డు వేయుట.	700.00	35.00
8.	హరిజనవాడ రేడియో రూమువద్ద కల్వర్టు కట్టుట	1800.00	90.00
9.	అబ్బాయిమియం డోయిన్ . పేర్లు ఉబ్బెత్తు అంకెలలో, అంకెల సైజు ½ × ½	—	25.00

తక్కువ అయినట్లు పెండరుతోపాటు కాంపుల్ పంపవలెను.

(సం) కె. జయదేవవర్మ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

15.11.69.

ప్రధాని ఇందిర, శ్రీ కామరాజ్‌లతో శ్రీ కృష్ణమాచారి భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 20— మాజీ కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న పార్లమెంటు ఇక్కడ ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకున్నారు.

అంతకుముందు అయన విమానంలో మద్రాసు నుంచి ఇక్కడకు వచ్చారు. ప్రధానిని కలుసుకోడానికి అయన విమానాశ్రయంనుంచి నేరుగా పార్లమెంటు భవనానికి వెళ్ళారు. తిరుగుప్రయాణం పేపు పంథావణాలు జరిపారు.

తరువాత శ్రీ కృష్ణమాచారి శ్రీ కె. కామరాజ్‌ను కలుసుకున్నారు.

సమైక్యతా చర్చలకొరకు రాలేదు

సమైక్యతా చర్చలు కొనసాగించడానికి కాబోలు ఇక్కడకు వచ్చినట్లు వచ్చిన వార్తలను ఖండించారు. పార్టీలో సమైక్యత నాశించే విషయంలో నాయకులతో చర్చలు జరిపడానికి కాదు వచ్చినవని శ్రీ కృష్ణమాచారి ఇటీవల మద్రాసులో చెప్పిన విషయం పాఠకులకు విదితమే.

తన పేపాతుంను కలుసుకొనడానికి రాజధానిలో కొద్ది రోజులు ఉంటానని అయన చెప్పారు. కాంగ్రెసు పార్టీలో కాకా పరిణామాలను గురించి చర్చించడానికి అయన ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.

శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి: శ్రీ సాదిక్ తిరస్కారం

శ్రీనగర్, నవంబర్ 20— ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని బహిష్కరించవలసిందిగా కోరుతూ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేసిన జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్ నిన్న తిరస్కరించారు.

శ్రీ సాదిక్ సమావేశమైన శ్రీ నిజలింగప్ప నాయకత్వాన వర్కింగ్ కమిటీ తీసుకున్న నియమావళి ఎదుట తర్కం వలె తంగా ఉత్పన్నమయిన పరిస్థితులలో ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరుకాక పనేదీ లేదని చెప్పారు.

నవంబర్ 22 న అంతా స్పష్టమవుతుందని

శ్రీమతి ఇందిరా గాంధి వెల్లడి

